'మల్కాజిగిరి'లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

- అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ నేతలు



మల్కాజిగిరి చౌరస్తాలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్‌లో చేరిన చిన్నయాదవ్, నాయకులతో అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

మల్కాజిగిరి, నవంబర్ 19: మల్కాజిగిరి నియోజకవర్గంలో గెలిచి చరిత్ర సృష్టిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి చౌరస్తాలో జరిగిన సమావేశంలో టీడీపీ నాయకులు విజయ్‌కుమార్ యాదవ్‌తో పాటు దాదాపు వందమంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సరియైన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో నా యకులు, కార్యకర్తలు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేయా లని అన్నారు. మల్కాజిగిరిలో గెలుపు తథ్యమని అన్నారు. నాయ కులు, కార్యకర్తల ఉత్సాహం చూసి ప్రతిపక్షాలు నిరసించి పోతు న్నాయని, డిపాజిట్ దక్కకపోతే పరువు పోతుందని ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తు న్నామని అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతలు కోరుకుంటున్నారని, ఇవన్ని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్ సునీతారాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బద్దం పరశురాంరెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్, హన్మంతరావు, మురుగేష్, అమీనుద్దీన్, ఖలీల్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు

ప్రచారంలో భాగంగా చిన్నారితో అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి

వినాయకనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు బోనగిరి సురేశ్‌యాదవ్ , తదితరులు

గౌతంనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సునీతా రాముయాదవ్, తదితరులు

బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ ఖాయం

ఎన్నికల ప్రచారంలో బోనగిరి సురేశ్‌యాదవ్

నేరేడ్‌మెట్, నవంబర్ 19: తెలంగాణలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోనగిరి సురేశ్ యాదవ్ అన్నారు. ఆదివారం వినాయకనగర్, నేరేడ్‌మెట్, గౌతంనగర్‌లలో ఆయన బీఆర్ఎస్ గెలుపుకోసం ఇంటింటికి మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మిషన్ భగీరథ, మిషన్ కాక తీయ, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలు చారిత్రకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ హామీలను ప్రజలు నమ్మరు

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మరని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా దయానంద్‌నగర్, గౌతంనగర్, ఉత్తమంనగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంకటరమణ, నాయకులు మేకల రాముయాదవ్, వేణు నాయుడు, జస్వీర్‌సింగ్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాసచారి, బాజు, ఏడుకొండలు, భిక్షపతి, వీరేశం, దత్తాత్రేయ, అనిత తదితురులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

దయానంద్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్

కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి

అల్వాల్ డివిజన్‌లో అపార్టుమెంట్‌వారితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, మల్కాజిగిరి, నవంబర్ 19: బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నెస్ట్‌కాన్, చింతల రెసిడెన్సీ, సాయికృపా అపార్టుమెంట్, చాణక్య షేల్టర్స్, సత్యసాయి అపార్టుమెంట్ వారితో ఆదివారం సమావేశం నిర్వహించి.. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అపార్టుమెంట్‌లో ఉన్నవారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. నీరు, విద్యుత్, సీసీ రోడ్లు ఇప్పటికే వేశామని, అవసరాన్ని బట్టి మరిన్ని అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. సంక్షేమ ఫలాలు అందరికి అందజేస్తామని అన్నారు. ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, వీఎస్ రాజు, సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లో బీఎల్ఆర్ ఉధృతంగా ప్రచారం

కాప్రా, నవంబర్ 19: కాప్రా డివిజన్‌లో ఆదివారం ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి గూడ పద్మారావునగర్, ఓల్డ్‌కాప్రా, భాస్కర్‌రావునగర్, ఈశ్వరిపురి కాలనీ, లేక్‌వ్యూ కాలనీ , సైనిక్‌పురి కాలనీ పార్కు తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా మార్నింగ్ వాకర్స్‌ను, కాలనీవాసులను కలిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశా రు. పలు ప్రాంతాల్లో స్థానికులతో సమావేశమై ఉప్పల్ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరవధికంగా కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆయనతో పాటు ఆయన సోదరుడు బండారి నీలంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్తీకమాస వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ

నేరేడ్‌మెట్, నవంబర్ 19: గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 26న కార్తీకమాస వనభోజనాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రాఘవ్ చెప్పారు. ఆదివారం నేరేడ్‌మెట్ ఆర్కేపురంలోని వైట్‌హౌస్‌లో వనభోజనాల వాల్ పోస్టర్‌ను ఎన్‌జీవో అధ్యక్షుడు గోపు రమణారెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మారెడ్డితో పాటు ప్రతిభ కనబరిచిన ఐఏఎస్, ఐపీఎస్‌లు, విద్యావేత్తలు, క్రీడాకారులు, శాస్త్రవేత్తలు, సామాజికవేత్తలకు రాయలసీమ రత్నం అనే బిరుదు, సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా రాయసీమ రుచులతో విందు భోజనం కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్తీకమాస వనభో జనాలకు గ్రేటర్ రాయలసీమ వాసులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి తప్పకుండా విచ్చేయాలని రాఘవ్ కోరారు. పోస్టర్ ఆవిస్కరణలో సుబ్రమణ్యం రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు దామోదర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మి గోపు పాల్గొన్నారు.

గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాఘవన్, గోపు రమణారెడ్డి , తదితరులు